

అనసూయాదేవి.

శ్రీ ర స్తు,

శ్రీహయగ్రీవాయనమః.

అనసూయానాటకము.

ఆనంత భైరవిరాగము.

ద్విపద.

అనియిట్లుభువిలోన అనసూయయనెడి- ఘన పతి వ్రత చరిత కథలెల్లగూచిన - తిరుపతిలోపల ధీరుడై యున్న- వరవారణాశికు లాబ్ధిచంద్రుండు - రసికు డౌ వరసుబ్బ రాయకవీంద్రు - డెసక మెసం గసు కృతిజే సియుండె - దానినెత్తుకవచ్చి దజీఁపనిసేయు - వర రంగరాజుకు లాబ్ధిగంభీరు - బోంధాడె చిన్నాజి రా వనైడునట్టి- వాని నొసంగిన నంత కెచ్చుగను- యీ కృతిగావించి యిచ్చిననేను - ప్రబలంబు జేసెద ప్రజ లెల్లవినగ - విభవంబుగలిగియు విఖ్యాతిజెంద - నను చునుబహువాంఛనతడుబలుకంగ - వినినేను సంతోష మినుమడింపగను - ఘనముగామున్నన్నకథకొంతగూ చిన - తగుపాటిగనుకొన్నిదరువులుగాను - పొగడొం దపద్యముల్ పొసగించినేను - విస్తారముగనుగా వింట తికథను - పతివ్రతచరితంబు బహుపుణ్యకరము - నతు

లితసంపద నాయు రారోగ్య - మగునని శేషాద్రి మ
హనీయుపేర- హరిహరకమలగర్భాదులపేర - భార
రతిపేరశ్రీ పార్వతిపేర - నారాయణిశ్రీరంగనాయకుపే
ర - వరదరాజులపేర దసుమతిపేర- రాములపేర శ్రీ
రమణునిపేర - ప్రేమతోమతగూర్చిన పెద్దలుమెచ్చ -
వరపైడిపాటి వంశాబ్ధిలోబుట్టి- నరులెన్నదగినయా
నరసనమంత్రి - కరలేకబుచ్చనమంత్రిజన్మించె - నతని
కినేనునుసమరజనించి - హితవుగా పెద్దల యనుమతివ
డసి - మతిమంతుడై నేను మహిలోననిపుడు- నాపేరు
నిప్పుగనయముగాడీని - ప్రాపొందజెప్పెదపాత్రులకెల్ల
వందనమొనరించి వసుధను కీర్తి - జెందగనిల్పితి స్థిర
ముగాధరను [illegible] శ్రీభద్రకాళికాదేవియనుమతిని - ప్రా
బల్యమ్ముగధరణి [illegible] బలంగవలయు - ననిమెంచిశ్రీహ
రి[illegible]ంబుగాను- దనరగాయీకృతి ధరియించినాడ- [illegible]
సూర్యచంద్రులువరలు మట్టునను - మిన్నున తా
[illegible]లున్న మట్టునను- వసుధనుయీకృతివర్ధి

ఆనందభైరవిరాగము-ఉత్పలము,

శ్రీశైలవాసు కృపచేధరనెందున కీర్తి మించ
గా । భూపతులోదిగా సకల భూప్రజలెల్లను చూచి
చాలనూ। పాపహరంబులయ్యేనని పల్మరు సంభ్రమ
మందనేనునా । శ్రీపతిపద్మముల్ ధలచి చెప్పదలంచితి
సీప్రబంధముల్ ॥ ౨

భైరవిరాగము- కందము॥

శంకరుముద్దుకుమారకు । పంకజముఖి హితునికిపతి

పట్టికిమరిని । శ్శంకతోవందనమిడిబల్ । పొంకము గా
నీకవిత్వమునురచియింతుఁ౯॥ 3

దరువు-నాటరాగము-

జయవేంకటాధీశ। జయసురాగ్నిజధీశ।
జయసర్వజగధీశ। జయశ్రీనివాసా॥ జయ॥
శరణుశంభుకుమార। సర్వవిఘ్నవిదూర।
శరణుపన్నగహార శరధిగంభీరా॥ జయ॥
మొక్కెదనువృదుపాణి ముదితభక్తశ్రేణి।
చక్రహస్తునిరాణి సర్వసమవేణి॥ జయ॥
జోహారుమృదుగాత్రి జోహారుజనయిత్రి।
నీహారగిరిపుత్రి నీరజసునేత్రి॥ జయ॥
వ్యాసునపగతదోషు వర్ణించెదను శేషు।
వాసవస్తుతపోషు వరకాళిదాసుఁ౯॥ జయ॥
వినుతింతునారదుని వీణావిశారదుని।
మునికేకనీరదుని ముదితశారదుని॥ జయ॥

కందపద్యము- నాటరాగము.

శతపత్రమందుమిక్కిలి। చతురతగాజనన్నమె న శా
రద పతికా। శతపత్రునయనుకోడలి। నతిశయముగమ
దినిదలతు ననుదినమిటులఁ౯॥ ౪

వ్యాసాదిమునివర్యుల । వాసిగకొనియాడి సుకవివ
రులకుమదిలో। దాసోహమొసగియిఁకృతి। జేసితి భువి
లోనకీర్తిఁజెందుటకొరకై॥ ౫

కం॥ఆనందభైరవి రాగము,

వరమంజుగాణి వంశజు । డరయంగా రామసుకవి
యనుపుంగకవితా।గురిజెప్పెననుచుమిక్కిలి । కరమొప్పగ
వందనంబుగావింతుమడక॥ ౮

శ్లోకమ్॥

వారణాశికలోద్భూత సుబ్రహ్మణ్యకవిశ్వభం।
అనసూయాచరిత్రంతు కురుతే మోక్షదాయకా॥

గీ॥ఆనందభైరవి రాగము.

నేటుమిరంగశ్రీపైడిపాటి కులజుం । డైన సరసస
మంత్రికినమరు వేంక । మాంబకుదయించియరసినే వేంక
టేశు।సేవజేసితిపినుడనాకవనమిపుడు॥ ౯

కం॥ఆనందభైరవిరాగము.

నేనాపుణ్యముచేతను । శ్రీనేతందలచి కృతియనే
యుటకొరకై । బూనితి సభవారెల్లను । దీనినివిని చాల
సంతసింపగవలయుక॥ ౧౦

వచనము.

అనియిష్టార్థంబుగానాజన్మవృత్తాంతబంతయుం జె
లియుం జెప్పి నేరచియించు ననసూయా నాటకంబను ప్ర
బంధంబునకుగథాక్రమంబెట్టిదనిన॥ ౧౧

ద్విపద- ముఖారిరాగము.

శ్రీకరమొప్పవాసిగభూమిలోన - ప్రాకటమైన స

త్వసహాయులయ్య- నిష్టాగరిష్ఠులై యుతాత్ములయ్య-
అష్టాక్షరిధ్యానపమరువారయ్య- పంచేంద్రియములు
చిగబట్టువారయ్య - పంచాక్షరిజ్ఞానసనతనకు లయ్య
మంత్రరహస్యముల్ మరగినవారు - తంత్రోజ్ఞుఁడొకవాని
దలచెడువారు - ఖ్యాతిగా నాదభేదము లెరుగువారు-
యీరీతులైనమునీశ్వరుల్లో - ధారుణి నంపంచ తపసు
లైయుండు- రండునత్రిమహామునీశ్వరుఁడు - పొందు
మీరగతపఃపూర్ణుఁడై యుండు - నమునంచునామునికిను
సైనభార్య- యనసూయ యనెడిచిన్నది యొకతెగల
దు - భూమిలోఁగలయస్త్రీలకెల్ల - వేసూరు పతి
వ్రతయనన్నొప్పుచుండు - సమరగా నామానియాసతితో
డ - క్రమముగా పంచాశాలలోన సుఖము - లనుభవిం
పుచువారలతిశయభక్తి - గనునిశ్చయుండి చక్కనగ నా
మానిని - వగనైతి పాతివ్రత్యమిని ముదిలోన - నెవ్వరు
లేకను నామానియుండె॥ ౧౨

సంధి॥ చం॥ తోడిరాగము.

బలువుగవిష్ణు వీశ్వరుఁడు బ్రహ్మ త్రిమూర్తులు నొ
క్కనాఁడునీ । యిల పయి దేవదైత్య మనుజేంద్రుల
లోనపతివ్రతాజనుల్ । నెళవుగనెక్కడుందురనినిశ్చల
ముల్ మరిగానలేకవా । రలరగసంశయంబొదవ నంద
రుగూడగనొక్కచోటికిన్॥ ౧౩

సంధి-గీత-తోడిరాగము-

వచ్చి యొకరికొకరువనరుగావారిలో । యోచనము

లం సేయ పుండియవల। యిందుగాన లేమయీలోకము
నడిపి। కలియుగంబు జేరి గనగవలయూ॥ ౧౪

దరువు- మధ్యమావతిరాగము.

వైకుంఠుడొచ్చెనమ్మలారా। యీలోకమునకు॥
వైకుంఠుడొచ్చెనమ్మలారా॥
వైకుంఠుమునద్వారిగ ఖగపతిపై కొలువైతన పరివారంబులతో॥ వైకుం॥
మంచిపట్టంచు కోవతిగట్టి। బంగారుసరిగాలంచు శాలువపైవాటుగాజుట్టి। మించుపంచెలతో మెరయుకిరీటము। అంచితముగాగనుపించగ నవ్వుచు॥ వైకుంఠు॥
శంఖచక్రముధరియించి। దాసూలపైనా। శంకలేకనుకరుణించి। అంచితముగ ద్వాదశ నామములిడి। పంకజముఖుడతిపొంకముమీరగ॥ వైకుం॥
తుంబూరులాదిగాగలవారుతనపై నిభక్తిగీతంబూరలనుబాడువారు। అంబరమునధ్వను లదరగభక్తులు సంబరముగకృతిసాల్పుచునడువగ॥ వైకుం॥
సురులుమునీంద్రులెల్లగూడి శ్రీపైడిపాటిహరినీవే యనుచుచాలవేడి। తరుణులెల్లసుందరముగ మంగళకరముగహారతులమరనొసంగగ॥ వైకుం॥

సంధి- గీత- తోడిరాగము॥

ఇటుల యీలోకమునకుశ్రీ విష్ణుడపుడు। వచ్చిసదనంబుజేసికూచున్ననవల। నతనిగనుగొని జనములంద

రును నపుడు। వినుతి జేసిరిచాలనిట్లనుచు హరిని॥ ౧౬

ఆనందభైరవిరాగము-ద్విపద-

ఓసురమునినాథ యోకృపాయోధ- ఓసర్వసమ్మో
ద యోదశనాధ- ఓభక్తమందార యోధరా ధార -
యో పుణ్యసంచార యోయోగసార- ఓయచ్యుతానం
తయోహేమకుంద- ఓయిందిరాజయయోగుణవిధేయ
యోతులసీధరయోదైత్యహరణ - యోతోయజాతాక్ష
యోసిరివత్స-నీమర్మములుగనినేరుపొగడెదరు-మేమెం
తవారము మిమ్మునుబొగడ- మాపుణ్యముల చేత మహి
లోనమిమ్ము- నీపట్లకనుగొంటిమిందీవరాక్ష - పుణ్యాల
మైతిమిభువిలోనచాల- గన్యతగలిగెనిక్కముగ మాకె
ల్ల-శరణుజేసెదమువాసిగమిమ్ము నెల్ల- కరుణించిబ్రో
వుశ్రీకంజదళాక్ష - యనిపైడిపాటిశ్రీహరినియా- జన
ము-లొనరుగాప్రార్థించిరొప్పుగనపుడు॥ ౧౭

సంధి- గీతం- తోడిరాగము,

విష్ణునప్పుడు నిట్లుప్రార్థించుచున్న।నతడు భక్తుల
యెడ కరుణాబ్ధినిలిపి। యన్న శ్రీకంఠుడచటికినేగుదెం
చె। నందివాహనమెక్కియానంద మెసగ॥ ౧౮

దరువు-శ్రీరాగము-ఆదితాళము-

ఈశ్వరుడరుదెంచెను - నయముగనచోటికి శాశ్వ
తముగభక్తజనముల బ్రోతునని॥ఈశ్వ॥

నందివాహనామునానందముచాలగ। పొందుగము
నివరులందరుబొగడగ॥ఈశ్వ॥

ఘంటవాయించుచు శంఖఘనాదము సూదుచు। జంట
గనాద మంటియు వీనుచు॥ ఈశ్వ॥

కుంభక రేచక పూరకములు జేసి। తుంబురు నారదా
దులంబరమునాడాడా॥ ఈశ్వ॥

సురలు మునీంద్రులు సొంపుగ వేడగ। సరాగునన్నై
డి పాటిహారియున్నాటకి॥ ఈశ్వరుడదు॥ ౧౯

సంధి-కం॥ తోడిరాగము.

ఈక్రియవచ్చి శంకరుడు। డాయూథిగ విష్ణుసదనమందున
తానుణ। చేయుత కరూచుణన్ననుసట। వారందరు సతని
స్తోత్రమప్పుడు జేసిరి॥ ౨౦

ఆరభిరాగము- చూర్ణిక

శ్రీమతుశంకరనందివాహనానంద- మునిబృంద నం
దానంద సానంద వరమునిప్రముఖస్తోత్ర పాత్ర- అఖిల
సురాసుర మునినరసేవితం। సంభావితం। యోగి హృద
యమానస కాసార- ఓంకారాదిశత నాదప్రవిణా। శూ
లాయుధధర। సుందరాకారం ధీరం పంచాక్షరాదిసక
లాక్షరసంయుత మంత్రతంత్రప్రవీణా భూలోకభు
వర్లోకాది అతలవితలాది సకలకార్యా ప్రకాశ మా
నా మధనోత్సా రణం కారణం హాం హిం యూం జం
రాం రీం శం శుం యం యం లూం లూం అం అం ఈం
క్షుం ఘూం ఘిం ఘిం బ్రాం బ్రిం సంసం హాసం హాసం బ్రాం
బ్రాం టటటట రూంరూం తంతం రంరం సకలరిపుమ
దనం భక్తవర్ధనం యూంయూం శ్రాం శ్రాం జ్రిం జ్రిం
డఢడఢ ళళళళ ద్రాం ద్రిం తుం తుం గ్రాం గ్రీం సకలమం

త్రిప్రవీణకారణం సురాసుర వందిత మౌనిబృందకాసక
లయోగాభ్యాస విలాస సైడిపాటి శ్రీహరిసహితవాసం
శ్రీగౌరీవిలాసం శ్రీసాంబశివానమస్తేనమస్తేనమః॥ ౨౧

సంధి- కం- కళ్యాణి రాగము.

అనియిటువలె శ్రీశంకరు। కనుపుగ నందరును బ్రమొ
క్కొరప్పుడుచాలా। వినయంబుగ హరిహరులును। ఘ
నముగనటులున్న కమలగర్భుడువచ్చెన్॥ ౨౨

దరువు-మధ్యమావతిరాగము.

బ్రహ్మదేవుడువచ్చెనప్పుడు హరిహరులకడకు॥ బ్ర॥
బ్రహ్మదేవుడువచ్చెనిటుబలుగర్వాంబునభక్తవైరుల
సంహారంబులు సేయుచునుయాబ్రహ్మదేవుని సురలు
గొల్వగ॥ బ్రహ్మదేవ॥

హంసవాహనమెక్కి యంబరుభ్రమిసి చూడగ త్రి
పురలనిటు విధ్వంసములుసేయగనా కంస మర్దనుచెం
తకప్పుడు॥ బ్రహ్మదేవ॥

భారతీవిభుడైనబ్రహ్మ యపార వారపు సురలు
గొల్వగ। కోరితుంబురులాదిగాగలవారు గానము సే
యుచుండగ॥ బ్రహ్మదేవ॥

గరుడగంధర్వాది కిన్నెరవరులుప్రస్తుతిసేయుచుం
డగ। దురితముగ శ్రీసైడిపాటి హరియు శంకరులు
న్నచోటికి॥ బ్రహ్మ॥ ౨౩

సంధి- గీతము- తోడీరాగము-

ఇట్లుబ్రహ్మదేవు డేతెంచివచ్చి। యీశ్వరుడును

విషవునున్నచోట।నిలిచివానేఫ్రుగా కొలచి యున్న
మెల్లవారునుపొగడిరిమెలమినతనీ॥ ౨౩

యాల.

సురలుగొల్వాగానుభక్తవరులు ప్రస్తుతించాగాను
గరుడగంధర్వాదూలునిన్ను ఓబ్రహ్మదేవా। సరగున
వేదూకోరామున్ను॥ ఓబ్రహ్మదేవా॥

స్థావారా జంగములానెల్లా నీవిధమున సృష్టిజేసి
ప్రోవవాజీవములానెల్లాను॥ ఓబ్రహ్మదేవా॥ నీవెకావా
భూమినెల్లాను॥

కారాణాముకెల్లానీవె కారాణాకర్తనుచు నిన్ను
కోరిధన్యూలయిరందారు॥ ఓబ్రహ్మదేవా॥ నీసమానమె
వ్వారులేరూ॥ఓబ్రహ్మ॥

పుట్టించిభూమిలోవారి కష్టా నిష్ఠురములు వోసట।
యిష్టమూగా వ్రాసివేతూవు॥ఓబ్రహ్మదేవా॥సృష్టిసేయ
నీవేకతాఁవు॥ ఓబ్ర॥

నీసాటికరుణాచేతగాసిమాలి మరికొందారు దా
సులయికృతిజేసీనారు॥ఓబ్రహ్మదేవా॥ నీసమూనామెవ్వా
రులేరూ॥

ధారుణిలోచాలావేడ్కగోరిమీరి పైడిపాటి హా
రితోడాజేరుకున్నావు॥ ఓబ్రంహాదేవా॥సారసముగా
నిలచియున్నావు॥ ౨౪

గీతము॥ రేగుప్తిరాగము.

బ్రహ్మానందరునీరీతి ప్రస్తుతించి। సురలుమునులునుకి
న్నరవరులు గొల్వ। నచట ముగ్గురు మూర్తు

లున్నయట్టివేళ నారదమునీంద్రుడచటికేనేగుదెంచె॥ ౨౪

కందార్థము- రేగుప్తిరాగము.

పులిచర్మము రుద్రాక్షలు। కలిగియు విభూతి పూ
తకలిగియుజడలుఁ। గలిగియు పావాలమరియు। నలినజ
హరిహరులసభకు। నారాదామవుని। యిటుశంకారా
గ్రులున్నట్టిసభకు। చేరావచ్చెను కీర్తిమీరా। కోరి
కెతోయిటుచేరి త్రి। మూర్తులుపారముగాకృప మీర
వేడెనూ॥ నారాదామవుని॥ ౨౫

సంధి॥ఉత్పలమాల.

నారదుడిట్లువేడిననునంత త్రిమూర్తులు నాముసీం
ద్రునిఁ। ధీరతయొప్ప నేడిటకు దివ్యమునీంద్రుడ వీవువ
చ్చుటే। కారణమయ్యెమాకునది గాన్పడ జెప్పుమట
న్ననామునిఁ। వారిని జూచి దర్శనము కొచ్చితి నం
చువచించెనప్పుడుఁ॥ ౨౬

(విష్ణువునారమునితోచెప్పుట)

కందపద్యము- ముఖారిరాగము,

నారదమునియాముగ్గిరిలోరవ్యముగానుయివుడునో
కప్రక్కయటుఁ। దీరక యున్నదిదానిని। యేవిధము
ససంశయంబుమదిదీర్చవయా॥ ౨౭

హరిహరాములతో నారదుండిట్లనియె॥

గీ॥ మీరుసర్వజ్ఞులయ్యుండి మీరు నన్నుప్రశ్న సంశ

యడిగితే ప్రబలముగను। నేనుజెప్పుదునెటు॥ మీకు నిశ్చయముగ। మీకుతెలియనిదేమున్నది లోకమంద॥ ౨౯

విష్ణువునారదునితోనిట్లనియె॥

కం॥ ముఖారిరాగము.

సురదైత్యయక్షరాక్షస। గరుడోరగసిద్ధసాధ్య గణములలోనన్। మరియేస్త్రీపతివ్రతమా। కరయంగాదెల్పవయ్యఘనమునివర్యా॥ ౩౦

విష్ణునకునారదుండిట్లనియె.

చం॥ సురలలో రాక్షసాదులలో సొంపుగసిద్ధుల సాధ్యులందుయా। గరుడులలోనలేరు బలుగహ్వర మందప్రపంచమందుస్త్రీ। కరముగసత్రివాని యసగా ముని భార్యనసూయ సుందరియా। తరుణోకతే పతివ్రతయు తప్పపతివ్రతలేదుభూమినిన్॥ ౩౧

విష్ణునారదునితోనిట్లనియె॥

క॥ ఆతరుణివద్దికరిగియు। పాతివ్రత్యమహిమ దెలియ పరచుకనిటకున్। రాతనుగానియిప్పుడు। రాతగదిక దెలిసిరమ్మునీవు మునీంద్రా॥ ౩౨

సంధి॥ కం॥ తోడిరాగము

హరిహరకమలజులామని। వరునకుసెలవిచ్చి బంప వరమునిచంద్రుం। డరయగచనిచని కాననమరలేకటుతిరిగితిరిగి మరిమరియప్పుడున్॥ ౩౩

సంధి - కందపద్యము.

ఆయత్రిపూపివర్యుం। డేయుండెడిస్థలము గనగనె వ్వరితుమెంతో। ధీయుతుడైనారదముని నాయతముగనత్రి

మానిచెంతకునరిగెజ   ౩౪

శ్రీరాగము-అటతాళము.

వచ్చెనారదమౌనియప్పుడూ। అమౌనికడకు। వచ్చె॥
వచ్చెనారదమునిచాలా। మచ్చికతో నామునియింటి
కి। వచ్చెనత్రిమునిభార్యతో ముచ్చటాడగ వలెనటం
చును॥ వచ్చె॥
తీరుగారుద్రాక్షసరుల।వ్వారిగామెడయందు గదలగ।
కోరియంగాంగముల భూతియు। పారవారముగా ధ
రించియు॥ వచ్చె॥

సంభరంబున హరిని దలచుచు। తంబురనుగానంబుసే
యుచు। అంబరంబునధ్వనులునెగడగ। డింభ కాదులుద
ద్దరిల్లగ ॥ వచ్చెనార॥
చర్మధరుడై యోగమునగల। మర్మ మెరిగియు తా
నుజేసిన। కర్మమెల్లహరింప జేసిన। నిర్మలాత్ముడై
ననన్ముని॥వచ్చెనా॥
సురుచిరంబుగ పైడి పాటతో। హరినిదనలో దలచు
కొనుచును। గరిమెతో అనసూయ యనిమెడి తరుణి
మనుణముగనుటకొరకై। వచ్చెనా॥   ౩౫

సంధి- శ్లోకమ్.

నారదాఖ్యోమునివరః దృష్ట్వాత్రేరాశ్రమంగతః।
దృష్ట్వానసూయాంతస్యాస్తు। పాతివ్రత్యపరీక్షయా॥ ౩౬.

సంధి.గీతం॥

ఇట్లునారదమౌనిమేతెంచివచ్చి। యరయననసూయ
యనుపతివ్రతనుగాంచి। దీనిపతివ్రతధర్మంబుదెలియ
వలయు। ననుచుయనసూయతోడనిట్లనియె నపుడు॥ ౩౭

వ॥ నారదుండనసూయతోనిట్లనియె॥

కందపద్యము- తోడిరాగము.

అనసూయానీకెవ్వరు। వినఁగాదైవంబు దానివివ
రింపుము నా। కనుమానముమానియనీ। వనఁగాననసూ
యయతనికపుడిట్లనియెన్॥ ౩౮

గీతం॥ భార్యలకునెల్ల దైవ మ్ముపతులు గాక।
యన్యులందరిదైవంబులనఁగ నేల। తానుపతివ్రతయై
యుండి తనపతికిని। మ్రొక్కలిడి నను పుణ్యంబు చి
క్కుచుండు॥ ౩౯

వ॥ నారదుండనసూయతోనిట్లనియె॥

దరువు- సావేరిరాగము-ఆదితాళము-

పతిసేవచేతయునీమది- పణతినమ్మబోకు- సత
తనతజనశంకరుండగుశ్రీ। పతియెజగదధిపతియైయుం
డగ॥పతిసే॥

సతులకుపతియే సకలాధిపుఁడని। విదితన్యాయపాశ
ములనుగట్టియు। బ్రతుకలేక మదిబాపలు తమతమఁజి
తుకుకోరిబలికిరియిదినమ్మకు॥పతి॥

జనన మరణములుస్వవశంబులుగా। ననవరతామ
యములకాశ్రితులం। ఘనమలపూరితకాయులపతులని
ఘనులనినమ్మిరికామినులకట॥పతి॥

సంధి- కంము.

అనియిటులనుయానారద। మునిబలికిన పలుకులెల్ల
ముదమునవినియా।యనసూయమవునిగనుగొని । యసు
మానములేకయిట్టులనియెఁ మరలన్॥ ౭౧

దరువు- మధ్యమావతిరాగము.

పోపోమవునీశా- మాటాడక॥పోపో॥
పోపోమవునీశవా పోవకనీవీ పాపబుద్ధినిటు పణతుల
గల పకు॥పోపో॥

హరియును హరుడును యజుడును సురలునునా- వ
రుడేయనినేవలచినదానను॥పోపో॥
వేదమార్గములు విడువని నాతో- వామలేటికిఁనీవ
లసినచోటికి॥పోపో॥ ౭౨

వ॥అనసూయకునారదుండిట్లనియె॥

కందార్థము- రేగుప్తిరాగము.

నారినేచెప్పెదవినుము। ధారుణిలోతనకు మగడుదై
వంబనుచున్। తేరకుతాటాకులనా। వారిగకవివరులు
వ్రాసుటొక్కటెకాని॥ పెనిమిటియేల యెక్కువయ్యె
ని- మక్కువదీర్పవా రొక్కరే గాక పెం। పెక్కన
పతియేల యెక్కువౌననుమాట। వక్కటే కాని- పెని
మిటియేలయెక్కువయ్యానీ॥ ౭౩

వ॥ నారదునితోననసూయయిట్లనియె.

కందార్థము - రేగుప్తిరాగము.

వినుమో నారదమునివర। ననువుగనీవిట్లుబల్కుట
లన్యాయంబా। మునుశాస్త్రవేత్తలన్నియు। మనసిజ
పతివ్రతలధర్మ - మును జెప్పలేదా - మునునామాటకని
తప్పరాదా॥ ఘనముగ పతివ్రత లనున్యాయమునుతప్పినను
స్త్రీలకెమబాధలుతప్పదనున్యాయమును జెప్పలేదా॥ ము
నునామాట కనితప్పరాదా॥ ४४

వ॥ నారదుండనసూయతోనిట్లనియె॥

గీ॥ ఏలయీమాటలెల్ల నీవేళనాతో। పలుకగానేమి
కారణంబౌనె స్త్రీలు। యచటపతివ్రతలయియుందురె
చటలేరు। దానినెరుగింపునాకునోమీననయన॥ ४५

వ॥ అనసూయనారదునితోనిట్లనియె॥

దరువు - సౌరాష్ట్రరాగము.

పతివ్రతలధర్మముపరికింపనగునా - ఓమవునినాథ -
యీగతినాపేక్షించ కారణమేలనో మవునినాథ॥

ఇంతులగుణములు నెట్లుగానగవచ్చు - మవునినాథ
వారెంతటివారోయీవింతగానగరాదుమవునినాథ॥ ప॥

భువిసూర్యచంద్రులు బుట్టినప్పటినుంచి మవునినా
థ - ధరను సవినాయముగ పుణ్య - సతులుండినారయ్యా
మవునినాథ॥ పతి॥

ఇంతులలోపతివ్రతలు లేకుండిన - మవునినాథ। యీ

వంతునధరణెల్ల - నమరగనిలుచునా-మవునినాథ॥పతి॥
వరపైడిపాటిశ్రీ హరికృపతో వారు - మవునినాథ-
యీధరలోనపతివ్రత లనుపేరుగాంతురు- మవునినాథ॥

సంధి- కందము- భైరవిరాగము.

అనసూయయిట్లు బల్కిన । వినినారదమవుని యప్పుడు వేడుకమీరం। గనునాపతివ్రతతోడుత। ననిశంబుగ మఱియుమఱియు నతఁడిట్లనియెన్॥ ౪౭

వ॥ నారదుండనసూయతోనిట్లనియె॥

ద్విపద-ముఖారిరాగము.

ఎందుకుననసూయయిట్లునాతోడ- నెందుకువాదింతువీభువిలోన- హరిహరు లుండగా నజుడుండగాను। నరలేకసూర్యచంద్రాములుండగాను-మస్తుగాశక్తులేమదకుండగాను। వీగందరునుభూమినిలుపంగలేక। వారకమరిపతివ్రతవల్లధరణి। నిలిచెనటంచును నియమించి నీవు పలుకుటతగదువో పణతిరోసికు । తారయు హల్యయు ద్రౌపదులాది। గాగలవారునిక్కముగనొక్కరికి। కాపురములుజేసి కడతేరినార। వారలనుపతివ్రతలనఁ దగునె ననిపైడిపాటిశ్రీహరిని దలఁచుచును । అనసూయతోడ నారదమునియనియె॥ ౪౮

సంధి- కందము - తోడిరాగము.

ఆనారదమునిబలకిన। యీనారీమణియుమవుని నా

యసనచటన్। మానగగనియామునితో। నానందముగా గతరుణి యప్పుడిట్లనియెన్॥ ౪౯

అనసూయనారదమునితోనిట్లనియె॥

దరువు- బిలహరిరాగము.

మవునినాథా నీవీమాటా। మాట్లా డూట తగది చెప్పేటా॥ ద్రౌపదిపతివ్రత కాదనుచు। యేపుమీరచెప్పితి విట్లనుచూ॥మవు॥

దుర్యోధనుడా భీమాను। గర్వించి వేల్వాలువి డగాను॥మవుని॥

యెన్నికోకాలంను విప్పినా యెన్నగా వృద్ధయ్యె తౌనా॥మవుని॥

కృష్ణుని మదిలోదల్చగను - కృష్ణుం డతుయ మన గాను॥మవుని॥

ఓడిపోడాదుర్యోధనుడు। పణతికినలనాడు॥మవు॥
ఆనిపతివ్రతకాకున్న-ఖ్యాతిగాహరివరమిచ్చునా॥మవు
సుదతులామనాసుగననుకుదరదెవ్వారికైనాను॥ మవు॥
సరగునాశ్రీసైడిపాటిహరిదలచుచుండేటిమేటి॥మవు

సంధి- కందము- తోడిరాగము.

ఆనిననుయాయత్రిమహా।మునితరుణికి నారదాఖ్య మునిబలువేడ్కల్। బెనగొననిట్లనుచునుతా। ననువందగ నవ్వుడుదెల్పెనామునిసతికిన్॥ ౫౧

నారదుండు అనసూయతో నిట్లనియె॥

కందార్థము। రేగుప్తిరాగము,

వినుమీధారుణిలోపల। ననువుగపతివ్రత లుయుం
దురనుచునునాతో।డనువాదిస్త్రీవిఘునముగ ।నీమాటలెల్ల
కల్లా।నీమాటవిననేనొల్లా ఒకరికియొకరిబల్లా।పోగడేరు
సుదతులెల్లా।యెల్లలోకములెరిగినదౌ్రపదినట్లా। పతివ్ర
తయనివాదిస్త్రీవి॥కల్లా॥ ౫౨

నారదునితో ననసూయయిట్లనియె॥

ద్విపద-ఆహిరిరాగము-

ఇనియేమినారదయిట్లుబలికెదవు।పదలకమరిపతివ్ర
తలులేరనుచు।పలుకగాదగునెయీపణతులందరును।యె
వ్వరిగుణముః నీవేమెరిగినావు। నవ్వులుగాకనీవాడినమాట।
నీకుచక్కగనుందినీమాటవినను। లోకములోనెవ్వరొప్ప
రీమాట। కాకుత్థ్సతిలకునికరుణకలిగుంటె। వారెబోనిటు
పతివ్రతలనిచాలధీరులై కృతులలొగెలియగాబలికె। రను
చు శ్రీపైడిపాటిని హరికరుణ।నను వు గానసూయనా
రదుకరియె॥ ౫౩

సంధి-గీతం- కళ్యాణిరాగము.

అనసూయయిటులనారదునితోడ।పలికిననుమపునివ
ర్యుడాపణతిమోము। చూచినాతోడ వాదింపు చుందు
వై తే। నీపతివ్రతగుణమునాకెరుగజెవుమా॥ ౫౪

సంధి-ఉత్పలమాలిక - యమునారాగము,

నారదమవునియిట్లరుచునామునిభార్యతో వాదులాడి నన్। తేరకువచ్చియీమవునిధీరునిరీతిగనుండిపోకబల్। నే రుపుమాటలెల్ల తన. నేర్చినయట్లుగ నీపతివ్రతా। నేరు పెరుఁగు జెప్పుమనియిట్లుగబల్కుటకేమిచోద్యమో॥ ౫౫

సంధి- చం- యమునారాగము.

అ:యనసూయతాతనలో నద్భుతమంచు దలంచి యామునిన్। కనుగొనిసంభ్రమం బొదవగా మునినా యకనాపతివ్రతా।గుణములెరుఁగవ స్త్రీవిదిగో దెలిపించె దచూడవయ్యయో। మునివరయంచునాతఁడణి మో మునసంభ్రమ మందనిట్లనెన్॥ ౫౬

కందము- యమునారాగము,

మునివరనాదుపతివ్రత। గుణముకనుంగొనగవ స్త్రీ వయి తెనేను।స్నుదముదలిర్పగనీపై। ననువుగచల్లెదనుజల మునా గుణమువలన్॥ ౫౭

వ॥ఇవ్విధంబుగ నానారీమణి కలశంబులోని యు దకంబుచేకొని నారదముని పయి నేమని ప్రోక్షించు చున్నది॥ ౫౮

శ్లోకము

పతిరేవహినారీణాం గతిరిత్యబ్రువన్ బుధాః। త

త్సత్యంయదివాసీంద్రో నారీభవతుగర్భిణీ॥ ౫౫

కందము- కాంభోదిరాగము.

అభిమంత్రోదకమాసతి। యమువుగ హరిభక్తినెంచి
నారదమునిపై।నసుప్రోక్షించిననాముని। మునిరూపమువి
డచియపుడముదితయినిలచెన్॥ ౫౬

నారదముని తెరదర్వ్వ.

ముఖారిరాగము। ఆదితాళము.

ఆడుగూపాముదాల్చినపుడు। నారదమునియాను
రూపాముదాల్చినపుడు। ఆడదియైకురులిదుచుచు ముడు
చుచు చేడెకుచములల్లాడగనప్పుడు॥ఆడు॥

పిరుదులందందవిస్తారముగా। సన్నాపునడుముమె
రయాగర్భముధరియించాగ।స్థిరముగదెహాముతెల్లి
నైనచను।లరయగనలుపయియమరగనాముని॥ యాడు॥

మన్నుమీదానుఆశకలిగె ఆపణతికెంతొ వుసాతత
నైనరూపుమెలగె। మోగ్నభోగసహితవుదాప్పి మరి
పన్నుగవేకెళ్లెన్నగగలిగె॥యాడు॥

ధరలోతరణులకెల్లమించియన్నటిగర్భ మెర
యా చాలగ ధరి యించి। పరువడిగనుశ్రీ పైడిపాటి
హరినరయగదలచుచునా మునికనుగొన॥ ఆడురూపా
ముదాల్చినపుడు॥ ౫౭

సంధి-కం-ఘంటారాగము.

నాలాబలిసెనుమధ్యము। బాలామణిరూపు యపు

డు పాల్వడియెనటుల్। వాలాయముగా మునిపతి। చూల
య్యేంబుడమిజను లుచూచుచునుండఁగ॥ ౬౨

సంధి॥ కం॥ ఆనందభైరవిరాగము,

నారదమునియిటువలెతా। నారీరూపంబుదాల్చి। నగ
సుతపతినిం। జేరగబోవలెననితన। నేరుపులెడబాసి తిన్న
నితనముతోన్॥ ౬౩

శ్రీనాథునకు దైవమునుప్రార్థించుట.

దరువు- ధన్యాసిరాగము. ఆదితాళము.

దైవమునెన్నుచుతల్లడిల్లుచున్। తనదైవమైనహరి
దలచూచును। పోయెనుకైలాసంబునకున్ వా। పోవుచుశ
రణనిపురహరువేడన్॥ దైవ॥

బలసినట్టికుచభారముతోడను। వెలయజేయుగా
ప్పపిరుదులతోడన్॥ దైవ॥

తెలుపెక్కినచెక్కులతోసంకట వెలదిరూపమునవే
దనబొందుచు॥ దైవ॥

విడియుచిక్కుబడువేనలితోవణకాడుచునుంచేవద
నాంబుజముతో॥ దైవ॥

వాడబారుచున్నవదనాంబుజముతో। వేడినిట్టూరు
పులువిస్తరిల్లుచునుండ॥ దైవమునెన్నుచు॥

దరువు- కాంభోదిరాగము-అటతాళము-

తంబురచేబట్టిదాసూడనైనాను। దైవమొర్వకపో

యే। నాతనువునతరుణి చిహ్నములాయె । శంభోశం
కరశర్వాణీధవ।కుంభివదనజనకాయిందనశా॥ తంబు॥
కాలత్రయవేదియని పేరిడుకొని చాలాలనైతిని
గా। నామదికెచోద్యమైయున్నాదిగా॥శంభోశంకర శ
ర్వాణీధవకుంభివదనజనకయిందనశా॥తంబు॥
ఈవరకెటిచ్చోట మోసపోనుగా। శూలాయుధశివ
సోమశంకరనీపాలబడితినీశా।గిరీశా॥తంబు॥
నారాయణునకు నీకీర్తిదెల్పితేనన్నుకాదనందు।రో
యిదివిన్నానేరమెంచుకొందురో ॥ తనవద్దికి చేరవద్ద
నందురో। శూలాయుధశివసోమశంకరనీపాలబడితినీశా
గిరీశా॥తంబుర॥ ౬౫

సంధి- కం- తోడిరాగము.

అనిపలుకుచునిలువకతా॥ ననువుగనీశ్వరునికపుడు
నతిశయభక్తిం। బెనగొన మ్రొక్కుచు మరియిట్లనుచను
ధ్యానింపసాగెనాసతియపుడుఁ॥ ౬౬

సంధి- గీతం- తోడిరాగము.

అనుచునారదుడపుడుశంకరునిదలచి। చాలవేడినమ
రియునాలీలలోహి । తుంబు ప్రత్యక్షమయ్యెనందొనర
నార।దునకుఫణిధరుడురువడితోడనపుడు॥ ౬౭
నారదుండీశ్వరునితోనిట్లనియె॥

దరువు-ఆదితాళము-నాదనామక్రియరాగము-

శంకరుడేతెంచెఁ నారదునిబ్రోవ। శంకరుడేతెం

చెక్।శంకరుడునుబలుపొంకముగనిరా। టంకముగాము
నినంకితమున గన॥శంక॥

దక్షహరుడురుద్రాక్షసరులునా । పేక్షగధరియిం
చక్షులెత్తబడ॥శంక॥

ధేనువైరిచర్మమునను। కూలుదైపూనిశంకమునువూ
రింపుచుక్॥శంక॥

బలుకృపగలశ్రీపైడిపాటిహరికలరగ హితుడైనబ
మునివేడిన॥శంకరుడె తెంచెనారదునిబ్రోవ॥ ౬౭

ఆదితాళము-సంధి- గీతం-తోడిరాగము.

ఇట్లువచ్చియునిలచిన యీశ్వరునిని । గాంచినారద
మవునియిట్లనుచు వేట్క।గాను స్తోత్రంబుజేసెనాగర
శకంరు।నకునునూతనసతిమైననారదుండు॥ ౬౮

దరువు- ఆనందభైరవిరాగము.

కావుమీవేళ।కైలాసనాథకావుమీవేళ। నారదుడ
నేనుసిగ్గామెనునే నేరకిటులయితి । భూరికరుణానీరధే
హర।చారణాస్తుతమారనీవే ॥కావు॥

నీతియునులేకఅనసూయతోదుర్నీతులను బల్క। శీ
తనగజానేతయిటులను నాతివలె నేనైతినకటా । కా
వుమీవేళా॥

పాలితార్యపాళీ । ననుబ్రోవుమిబాలవిధుమవ్రళి
యాలనవినను తూలబల్కకకాలగతిచూలాలనైతిని॥ కా
వుమీవేళా॥ ౬౯

అనిననారదునకునీశ్వరుండిట్లనియె॥

కం-తోడిరాగము.

అనసూయనుమీరనుమే।ఘనులయినను నోపరింతక
శవశమేలా।ననుజూచుచునిటకాత్యా।యనికైవడిసుఖము
బొందుమబ్జజపుత్రా॥ ౭౧

ఈశ్వరునితోనారదుండిట్లనియె॥

కం-ఘంటారాగము.

ఓయీశ్వరనేమునిన్నై।పాయకనిలుచున్నవత్రిపణాతి
ఘుజేసేక్।యీయున్నతంబుచేతను। నీసజ్జనుయెట్లుయం
మునికశ్రీకంఠా॥ ౭౨

నారదునకునీశ్వరుండిట్లనియె॥

కం_ ఆనందభైరవిరాగము.

నారీమణినీవైతివి। భూరిక్పపారస మెరుంగ ప్రరు
షుడనేనుక్।గారవమునమునపెద్దర। మారూఢిగసతిపతు
లుగనమరుదమింకక్॥ ౭౩

ఈశ్వరునితోనారదుండిట్లనియె॥

కంచార్థము - రేగుప్తిరాగము,

పతివ్రతమంత్రముచేతను। నతులితముగనేనునాడ
దానైతినిస। మ్మదముగనీకుంగాపుర। మతిశయముగనే
యుచుండునావనీశా। నీకిటుబల్కనవునాముహేశా
భువిలోనమునమిట్లుపురుషుడుసతిన్మైతే। అప్రమానముగు
మాట నంమరుజనులెల్ల॥ మానీశా॥ ౭౪

ఈశ్వరుండునారదునితోనిట్లనియె॥

కందార్థము - రేగుప్తిరాగము.

నేమగవాడనుగానా। నామీదటనీవునాడదానవుగావా। ప్రేమతోమనమొకటైతే। భూమిలోవారేమిబల్కబోరూ। వారంతయిటులున్నారు। జగములోనొకరికొకరు। అందరికిచేతీరూ। సారసనేత్రులకారూఢిగ నీదారి వెలసియున్నారు। నవ్వగాబోరు। జగములోనొకరు॥ ౬౫

నారదుండీశ్వరునితోనిట్లనియె॥

కందార్థము - రేగుప్తిరాగము.

దేవుడవనినినువేడితే। నావలలోనుండుమనుటనదితగవగునా। నీవేళనన్నుబ్రోవను। భావజరిపుకరుణారాదా భక్తితోఫాలనేత్రా. సక్తాజగములకెల్ల యుక్తాముగ నీవు నాకుముక్తా। రక్తిమీరనాసక్తివేడిన యుక్తాముగాకృప నిక్తాజూడవు। భక్తాత్రిఫాలనేత్రా॥ ౬౬

నారదునితోనీశ్వరుండిట్లనియె॥

శ్లోకము.

ఇత్యుక్తస్సంభునాశక్తం। మత్వాత్వంస్వస్యగచ్ఛతే। సత్యలోకంతతోగాత్రా॥ బ్రాహ్మణామవదన్మునిః॥ ౬౭

సంధి - గీతము.

అనుచునీరీతిగానెంచినారదుండు। యీశ్వరుండు నునన్నుబ్రోవలేడటంచు। పరగయోచించిశ్రీగౌరిపతినివిడిచి॥ బ్రహ్మకొరకయిసత్యలోకంబుజేరె॥ ౬౮

కందము - తోడిరాగము.

ఆసత్యలోకమునకమలాసనుగనియతడువ్యసనమం

దుచుజనియో। భూసురనాకనసూయయిటు। జేసెను స్త్రీత్వై
తి నేమి జెప్పుదు బ్రహ్మా॥ ౭౯

కందము-తోడిరాగము.

స్త్రీత్వై తినియీరూపము। బూనుకసేనెటుల గొ
ప్పబొందుదునటులం। గానేరమాన్పుమిదియని। యా
నారదమునిబ్రహ్మకప్పుడిట్లనియెన్॥ ౮౦

దర్వు-కాంబోధిరాగము.

తండ్రియేమందునాతను నిట్టులాయె వేంద్రమణిక
మణమునవెలదితనువాయె। చాలవేదనబొంద చూలొ
క్కటాయె। లీలబ్రతుకుదనిననిదిమఃఖమాయె॥తండ్రి॥
మోసబుచ్చగపోయిమోసపోతినిగా। దోసకారికి
యింత దొరకొనకున్నె। వాసుదేవుని కరుణ బాసిట్టు
లయితిన్॥ తండ్రియే॥
అనసూయచే। జిక్కియలతితనువాయె। యనిశం
బు స్త్రీలకాయ బలఘనమాయె। ఘనమాయె కానే
మొకమఫు బలువాయె। వనజసంభవ నాయుబ్రతుకా
గడాయెన్ ॥ తండ్రియే॥ ౮౧

సంధి- కం- యమునాకళ్యాణిరాగము.

అనియిట్టులనానారదుడు। డనుష్ఠగకమలాసునుసకు।
నతిప్రియమొదవం।గనునాబ్రహ్మయుబ్రియమున।ననువం
దగనారదునకునప్పుడిట్లనియెన్॥ ౮౨

ద్విపద- శోకవరాళి.

స్థావరజంగమసంఘములన్నెల్ల - నేవేగబుట్టించినై

గసియవారి - అనుభవమెల్లనువారినొందుటందు - ధీరత
తోదగలిఖియించగలను-నంతకుమించినయధికకార్యము
లు- చింతించిననునాకుచేతనేకాదు - యింతటిమాట
లు నెనసినాతోడ - చెప్పినమేనేమిసేతునారదుడ - నా
కిప్పగానీలాటివార్తలన్నియును - నాకుజెప్పగవద్దునా
విష్ణువునకు శ్రీకరంబుగనీవుచెప్పిననతడు - నీకార్యమెల్ల
నునెనసిరక్షించు-గాకనన్యులచేతగాదుయీపనులు - అ
నుచును శ్రీసైడిపాటిహరికరుణ - నారదున కెఱిగించె
నాకమలజుండు॥ ౮౩

* నారదుడువైకుంఠమునకు బోవుట-

సంధి- కం- తోడిరాగము.

అని బ్రహ్మయనా నారద। మునితోనిటు బల్కనతం
డు మోదముతోడన్। జవైకుంఠపురంబున। ననువుగ
నెంతెంచివచ్చె నారదుండపుడున్॥ ౮౪

వ॥ ఈవిధంబుగా వచ్చిన నారదుండు శ్రీహరినిజూ
చియేమనుచున్నాఁడు॥

దరువు. కాంభోదిరాగము. అటతాళము.

చూచెనారదమునిని వాచామగోచరు వాచంయ
మీవర్ధితున్। ఖేచర పతివాహు నీచదశన బాహుమే
చకఘునదేహున్। విమోహున్॥ చూచె॥

వైకుంఠనగరిలో ప్రాకెంపు టటికెల శ్రీకరమగు
చోటన్। పాకారిమణిమయ ప్రాకారములను చాకచ
క్యపువీటన్- పూదోటన్॥ చూచె॥

మణికిరీటమువానిమహానీయకౌస్తుభమణిదీప్తవక్షస్థ
లుఁడు।రణితకాంచీ మణి జితఖగమణి రక్షిత దేవము
నిఁడౌ సురమణిఁడు॥చూచె॥ ౬౫

సంధి- గీతం- ముఖారి-రాగము.

చూచిచిన్నబోయి సురమౌనియటుమ్రొక్కి। ప్ర
క్కిప్రక్కిసోలిసొక్కిచుండ। వాసుదేవుఁడబ్జభవు పు
త్రుఁగానెంచి। నవ్వుచిచూచియనియెమురహరుండు॥౬౬

శ్రీహరినారదునితోనిట్లనియె॥

శ్లోకము.

నారదత్వమంతస్వస్థిత్వం।కథమాశీర్వాదణోత్సుక।మా
భయంవెత్తతాం చిత్తే।సుగసేవదతత్వ్యదః॥

నారదుడుస్వామితోనిట్లనియె॥

దరువు- ఘంటారాగము-ఆదితాళము.

అనసూయనుచూచిబాలకనలబలికితివి। బహుపిన
లబలికితివి॥అనసూయను॥

పతిని సేవించకనుచు మతిచెడంటిగా। వోనత
ప్రమతాపగా॥అనసూ॥

వేదమార్గమిదిమోయంటి విగతమోహనా। వో
ఖగపతివాహనా॥అనసూ॥

పతిసేవవెలదులకు నశుభ మంటిగా వోయి భవ
రసుఖద॥అనసూయను॥

ఆతలోదరియు ప్రశంసవీతుజేసెగ। యీరీతుజేసె
గా॥అనసూయనుచూచియేను॥ ౬౭

సంధి- కందము - ముఖారిరాగము.

నారదుఁడిట్లుగ బలికిన । నారాయణుఁ డపుడుచూచి నారదమునితో । ధీరతతగనిట్లనుచును । సారస నేత్రుం డునారదాఖ్యునికనియెన్॥ ౮౯

దరువు- కళ్యాణిరాగము- అటతాళము.

ఎట్లుపొమ్మన్నాను పోవలెన్ । కర్మ మెట్లు రమ్మన్నను రావలెన్॥ ఎ॥

సృష్టింపపోషింపహానియింప జేయాను । యెట్లుజూచినకర్మమితరమొక్కటిలేదు॥ ఎ॥

కర్మమె బ్రహ్మదేవుఁడు ప్రోవఁ కర్మమె తనతల వ్రాసెను। కర్మఁగాక నిర్మలతత్వమవ్వహరి నెవ్వాడిమ నిలోనిల్పి చూచేదాక॥ ఎ॥

పాపాముపోగొట్టవిధము। పుణ్యాపదము గనుగొనె సాధనము। రూపు చూపొకటిగనె ప్రొద్దు గూర్చిన యు। నాపోజ్యోతినితనపాపల్లాగనుదాక॥ ఎ॥

గురువున్నచోటుతానెరిగి । అష్టాత్మరియందు చాలాగమెలగి। సరగునషడచక్రమరయశోధించి । శ్రీకర హైడిపాటిశ్రీహరినిచూచేదాక॥ యెట్లుపొ॥ ౯౦

సంధి- గీతం- తోడిరాగము

అపుడునారాయణుండిట్లనినదాని । వినియునారదము నీంద్రుఁడెలమిమీర- చాలవ్యసనంబునొందిమాధవునితో డ।పలికెనామునిపుంగవుండలరహరికి॥ ౯౧

నారదుండువిష్ణువుంప్రార్థించుట.

దర్వు-ధన్యాసిరాగము- ఆదితాళము

నేమిశ్రీవైకుంఠపురనాథ।- నేనెవరితోదెలుపుదునీ బాధ॥నేమిశ్రీ॥

తావక దాసుడనై యుండినే యీవగనొందుట తగదని ॥నేమిశ్రీ॥

భవభయ భంజనభద్రేశ భవ ముఖావర్ణిత పర మేశా॥నేమిశ్రీవైకుంఠ॥

సదయబ్రోవుహతసకలారి - మదకరిపాలక మధు వైరి ॥నేమిశ్రీవైకుంఠపురనాథ॥ ౯౨

సంధి॥వచనం

అనిన నారాయణుండు నారదుంజూచి -తత్పతివ్రతత్వంబు- ప్రకటనంబుసేయ మనంబున నిశ్చయించి నారదునితోనిట్లనియె॥ ౯౩

వచనము॥ ఓయినారదమహామునీ - ఏమయ్యాస్వామి

శ్లోకము ॥సూర్యశ్చలతివాయుశ్చ చలత్యగ్నిర్జ్వలత్యహో।పతివ్రతానకుపితాచేత్తదన్యధా॥ ౯౪

వచనం॥ఓనారదమహామునీ పతివ్రతమహాత్మ్యంబునసూర్యుడు సంచరింపుచున్నాడు- అగ్నిప్రజ్వలింపుచున్నాడు - వాయువు విసరుచున్నాడు - అట్టిపతివ్రత కోపించెనా - సర్వంబును విపరీతస్థితిని బొందునుగావున నీవాయనసూయను - ప్రార్థింపుము॥ ౯౫

సంధి॥కందము॥తోడి॥

అనిహరిబలికిన నామునిౕ వినిమది. సంభ్రమము చా

లవివరింపుచునా। యనసూయను గనుగొనియిట్లని ప్రా
ర్థింపుచును మ్రొక్కెనతడనసూయకున్॥ ౯౫

దరువు-అటతాళం- కల్యాణిరాగము-

దయను బ్రోవవమ్మా మాయమ్మా దయను బ్రోవవమ్మా-దయనుబ్రోవవమ్మధరణిలోనీసాటి దైవామే పతియను ధైర్యవతిలోకమున నైన లీలావతినీ సరిబోల రెవ్వరు దయను బ్రో॥

మాలిన్యరహితనీమహిమ తెలియవచ్చె బాలామణి నాజాలి మాన్పవమ్మ॥దయనను॥

సంధి- కందము- కళ్యాణి.

అనసూయనుయీవిధమున। ఘనముగనారదుడు వేడగా నాతరుణీ। మణియతనిచూచియప్పుడు। ఘనమలరగతానువేడ్కగానిట్లనియెన్॥ ౯౬

దరువు-దరబారురాగము- ఆదితాళము.

నారదమునిని నీవిటుబల్క నడితిగాదాని- ధీరత్వముగనీకు తెలియజెప్పినగాని- దూరుమాటలనన్ను తేరకేనంటివి॥నారదముని॥

పతివ్రతలేమయీభూమిలోన పణతులు తోడు-అతివెలందరువక్క చైమాటలాడేరు సతతాము గను కీర్తిసల్పుకొరకంటివి॥ నారదము॥

ఆగాడమనుచు యీభూమిలో నతివేలేదనుచు। చాగుగనీవిట్లుబలికితివందుకై వేగా మరోపించి యిట్లుజేసితినిన్ను॥నారద॥

తరుణులలోనా౯ అందరువక్కటనిచెప్పతగునా। నిరతా
ముగను కీర్తినెనసిపైడి పాటిహరిదయతో పతివ్రతలు
కొందరుగలరు॥నారద॥ ౯౭

సం. కం. తోడిరాగము.

అనసూయయిట్లునిష్ఠుర। ముననారదమౌని జూచి
మోదంబుననా। మునివనితయునపుడిట్లనివినయ విధేయ
ముగనతడువినన్లనిరె౯॥

దరువు. సౌరాష్ట్రిరాగము.ఆదితాళము.

తగదమ్మనీవిట్లులననూ। ధరనునగడాయె నాబ్రతు
కువిననూ॥తగ॥
నీమర్మమెరుగకను నేను। యిట్టునీతోడమాట్లాడినా
ను॥ తగ॥

నాకమఱమిటు జేసెనమ్మ। నీవునన్నిట్టుమాట్లాడ
కమ్మా॥ తగ॥
చాలవ్యసనముజెందినాను। నన్నుచలపెట్టకమ్మమ్రొ
క్కెను॥ తగ॥
పతివ్రతలుతేరన్నమాట। యింతగలిజేసెనన్నుయి
చ్చోట॥ తగ॥
బాధించతగదువో కొమ్మ నన్నుపలు మాఱుబ్రోవు
మాయమ్మ॥ తగ॥
మునివరులకెల్ల హెచ్చుగను। కీర్తిమొనసియుండి
నవాడనేను॥ తగ॥

నాకీర్తిఁపోగొట్టుకొంటినీవునందరిలోనొకతనుకుం టి॥ తగద॥

గుణమెరుంగకహాస్యములనుజేసిగురుతుయేర్పరుచు కున్నాను॥ తగ॥

వరపైడిపాటిహరికరుణా । దప్పినిరవుగనిటుజేసె గాఁషి॥ తగదమ్మ॥

అనసూయనారదునితోనిట్లనియె.

ద్విపదార్థము.

అనివినయంబుగానానారదుండు । అనసూయతోడ చక్కనగానుబల్క । నదివినియంతటయానారిమణియు కుదురుగానతని దిక్కును జూచి యిట్లు । లనియెనోముని చంద్రనామీదనీకు। ఘనమైనకోపమెందుకూ । నారాద మవృసిఘనుడావయ్యుండినందుకూ । అనువ్వాగనీవునన్ను హాస్యపుమాటలాడినవుడాంద సింతకొచ్చెనన్నేమంటే మిగలము॥ ఘనమైనకోపమెందుకూ॥ ౧౦౧॥

సంధి- కందము - ఎదుకులకాంభోదిరాగము.

యారీతిగబహువిధముల । నారీమణి బల్కనంత నారదుడప్పుడా। కూరిమితనలోతానిటులేరీతిగ కర్మమిప్పుడు విడుచునటంచున్॥

నారదుండనసూయతోనిట్లనియె.

దరువు-సౌరాష్ట్ర రాగము- అటతాళము.

నేనేమిసేయుదునాకర్మమిటులాయెనానసూయ

కృపమానకనన్నునీమముగ బ్రోవగదమ్మ అనసూయ॥ నే॥
ఆపురూపముతోడ నందారుచూడగ నానసూయ
నేనుపోడిమిగానెట్లుభూమిలోతిరుగుదు॥ అనసూయ॥
మానులకెచ్చైనదానిగానేనుంటిఅనసూయ । నీవయి
నాముదెలియకవాదించినాడనో అనసూయ॥ నేనే॥
యుర్వినియెవరైనగర్వపడగరాదుఅనసూయ। నా
గర్వమేనన్నిట్లుగాజేసిపోయెనునానసూయ॥ నేనే॥
వరమైడిపాటిశ్రీహరికృపలేకనుఅనసూయ । యీధర
లోననేనాడదానైతినేతల్లిఅనసూయ॥ నేనేమిసేయుదు
నాకర్మమిట్టులాయె॥ ౧౦౩

సంధి-గీతం-తోడిరాగము.

నారదుడుయిట్లువ్యాకులంబొందగాను। వినియనన
సూయ చక్రనగనారదాఖ్య। మునిచూచిసదయగనట్లు
బలుకవినియుమునినాయకునకునానతినస్త్రీ॥ ౧౦౪

అనసూయనారదునితోనిట్లనియె.

గీతం - భైరవిరాగము.

ఓయినారదనీకుమంత్రోదకంబు। పైనచల్లెదనవల
యీపణతిరూపు। మానిమునిరూపముననీవ మానుగాను।
ధరణియందుననిలుతువుదాక్ష్యమునను॥ ౧౦౫

సంధి-చంపకమాల- ముఖారిరాగము.

అనిమునిపైన మంత్రజలమప్పుడు యాయనసూయ
చల్లినం। దన సతిరూపముఙ్విడచి గొబ్బుననారదమవు
నియయ్యెనా।వనితకుగర్భమందునరుమైసుతులద్భవమం

దిభూమిలో। వనరుగవారలెల్ల ప్రతివత్సరనాయకులైరి
మెన్నగాఁ॥ ౧౦౬

సంధి-గీతం-దర్బారురాగము.

భువినినంతటనారదమౌని పురుష। రూపమును
బూని మౌనియు నేత్రమీర పరగనసూయా నటుగని ప
రమపురుషుడనుచు నారదముని యిట్టులనుచు బలికె॥ ౧౦౭

దర్వు-దర్బారురాగము-అటతాళము.

దయవుంచవమ్మ వో ఆనసూయ। దయవుంచ వ
మ్మా। దయవుంచుమికలోక త్రయములనిన్నునేనయము
గకొనియాడెదను కీర్తిమీరగ॥ దయ॥

లోకములందునీకైనహెచ్చైన దేశాంతలేదనినాకు
దోచెనుయింక॥ దయవుంచ॥

సతులకుతమతమ సుతులపైమమతలు మితిలేకయుం
చినమేరకునాపయి॥

సరసిజనేత్రి నేకరుణతో మునివరుడైన పైజిపాటిహ
రిని ధ్యానించెద॥ దయవుంచ॥ ౧౦౮

సంధి-కందం-తోడిరాగము.

నారదుడాయనసూయను। యీరీతిగపొగడి పొగ
డినమే తెంచి మహా। ధీరతతో నామునియు। చేరెనువై
కుంఠమునకు శ్రీహరికరుణన్॥ ౧౦౯

నారదుడు వైకుంఠమునకు పోవుట॥

దర్వు-నాదనామక్రియరాగము-రూపకతాళము.

నారదుడేగెనయ్యా। వైకుంఠమునకు- నారదుడేగెన
య్యా॥ నారజనకవపుపై రిక్కపాకవ నారాయణనారా

యణయనుచుక్॥ నారదుడేగెనయ్యవై కుంఠ మునకు॥

తుంబురుడును వేగ బంగారంపుతంబురబూనిరాగ, కంబుకంఠకనులంపటహరిహరిశంభు ముఖామరసన్నుత యనుచుక్॥ నారదుడే॥

వీణెనుమీటుచును పాపాత్మ్యలం జేపాని యుచా టుచును- గోణిరూపధరకోమలదేహాబాణాసురగర్వా పహాయనుచుక్॥ నారదు॥ ౨౦౦

సంధి॥గీతం॥తోడిరాగము

యిటులకలహప్రియుండగు జటిలవఱాళి।కటిలపూ నసదుమణాదకుముద హేళి॥ చటులనవర త్నఖచితసంస్థా నపాళి। స్ఫుటతరంబై వైకుంఠపురము గాంచె॥ ౨౦౧

కాంచిఅంతఃపురంబున కేగి చెంగట॥

శ్లో॥శయానానాగేంద్రంశయవిధృతచక్రాబ్జనుమ లం। దయాపారావారందరహసితసంతుష్టకమలం। పయోదశ్యామాంగంపరిఫలితయోగీసుకృతం। ద యారూపంమెహ్యాదయమమలంకురుహరే॥

సంధి॥గీతం॥తోడిరాగము॥

పృథ్వీసొంపుగపాదముల్ బిసుకుచుండ। నీళచామర ములువీవనీటుగుల్క। యిందిరాదేవిమణువులందిచ్చుచుం డ। శేషశాయై పవళించునదోషుగాంచె॥ ౨౦౩

సంధి॥గీతము॥తోడిరాగము॥

కాంచిపులకించివిపంచివిరంచిసుతుడు। పంచమశ్రుతి జేసివిపంచిబూని। ఝాంఝుణంఝుణంఝుణయనుచు। హరివినంగనువాయించెహరితతనుడూ॥ ౨౦౪

నారదుండువిష్ణుదేవునిం బ్రార్థించుట॥

దర్వు- రేగుప్తిరాగము- ఆదితాళము-

నారాయణాచ్యుతనాగేంద్రశయనా నారాయణా
శ్రీమన్నారాయణా॥

ధీరాసద్భక్తమందారాపుణ్యానుకూలా-పారాదను
జపరిహారాకమలాధర॥నారాయ॥

వారిజనేత్రపుణ్యాధారా-సుందరాకారా- శ్రీర
మానాథకంసారిక్షీరాబ్ధివాస॥నారాయ॥

సుందరాకారగోపందాసజ్జనపాల-మందారధార
సూచందానలంకార॥నారాయణా॥

సారసనేత్రరిపుసూదా శ్రీశంఖచక్ర-ధారాశ్రీపై
డిపాటిహరినన్నాదరించు॥నారాయణా॥ ౨౦౫

శ్రీహరినారదునితోఁబల్కుట॥

దర్వు- నాదనామక్రియ-అటతాళము-

వచ్చిననారదుజూచి-తానెచ్చరించిహరియింపుగబ
లికెను॥వచ్చిననారదునిజూచి॥

రావోయిబ్రహ్మకుమారాయీ బాజుజనయత్రి
పతి॥వచ్చిననారదుజూచి॥

ఫణిభక్తికొక్కమ్మేటివేసతులులేరు గదసాటొక్క
బోటా॥వచ్చిననారదుజూచి॥

భూమిదేవికినీకుమురోప మేపుత్రము నేడుకలుగ
జెన్మదాను-రావోయిబ్రహ్మకుమారా॥ ౨౦౬

సంధి - కందము - తోడి రాగము.

ఇందిరనుసిట్లు శ్రీహరి పొందుగ నుతియించి మౌనిపుం
గవునకుని। ట్లందముగ దెలుపుచుండెను। సుందర కరమైన
సతిని చూచుచు వేడ్కన్॥ ౨౦౭

నారదుడు శ్రీహరితో నిట్లనియె॥

శ్లో॥ తత్రాగతశ్శంభురుమాసమేతో। వాణీసమే
తశ్చతురాననోపి। ద్వావప్యభూతా ముచి
తాసనస్థా। శ్రుత్వా హరేం వ్వాక్య ముపాచ
శంకరః॥ ౨౦౮

దరువు - బిలహరిరాగము - అటతాళము.

వినవోయి ఋషికులనాథ। యీఘనదేహుమాటా
లు కపటాములేదు॥ వినవో॥

వసుధా దేవికివాణికి సీతకు - వసుధాలో నాకై నవని
తలేదనవచ్చు॥ వినవో॥

త్రిభువనసంచారశుభద మమ్ములచూచి విభులని బెద
రక వెలదిమున్న నెజెపుము॥ వినవోయి॥ ౨౦౯

అసిన పార్వతీపతకి నారదుడిట్లనియె॥

దరువు - సావేరిరాగము - ఆదితాళము -

మనవివినుసామి - వోమహాదేవా - నవివినుసామి - అ
యినానే జెప్పగదయయుంచివినవయ్యా। నయగుణాధి
కామైన నాతియొకర్తెగలదు॥ మన॥

తథ్యంబు మీమాట తలిరుబోణులలోన సత్యాత్ములలో
నావెరెసాటిలేసివారలె॥ మనవి॥

పాటించిసురాలయినా పణతిసిమీరాలేరు - మాటా

లు వెయ్యేలమరియుమీకైనాంతరమె॥ మనవి॥
మధ్యమాజగాతిలోన మహనీయగుణాళా లిబుద్ధి వి
రికంబెనా పూబోణి హెచ్చా నవచ్చు॥ మనవి॥
పేరు అనసూయ అత్రిమౌని నాతి భాగ్య సారావతీ
వ్రతసార్వస్వము దేగలదు॥ మనవి సువిశా॥ ౨౧౦

సంధి-కందము- ఘంటారాగము-

అనిననునారదుపలుకులు। విని సహియింపకనుపార్వతి
యునామౌనిక। గనుగొనియాతనికెవరియిట్లు నియెను హ
రిహారులునజుడునందరువినగాన్॥ ౨౧౧

దర్వు. కాంబోధిరాగము-అటతాళము.

యేమోయి నారదయింతాకువడిగట్టియింతవోరువ
రాదా-పంతమేలనో కభామానుమాచెంతపదరుచుపొగ
డెదవు॥ యేమోయి నారద॥

భామాలలోనతిభవ్యాత్ముగా లైనభారతినెంచగరా
దాయిట్లు వేమారువదరకవిశ్వంభరనైనవెలది నెన్నగ
రాదా॥ యేమోయినారద॥

ఆదిలక్ష్మినైనయతివెలకెచ్చా నివాదించగ రాదా
నీభేదబుద్ధివిడనాడవెన్నటికినీబిరుదు యేమొకాని॥ యే॥

సంధి-గీతము-తోడిరాగము-

పార్వతియు నారదునకునిభయముగానుయిట్లు
వాదించిపలికినయింతిమోము। నారదుండునుమరలపా
ర్వతినిచూచి। చాలకోపంబునొందియిట్లు నియెనపుడు॥

నారదుడు పార్వతితోనిట్లనియె॥

దరువు-ఆనందభైరవిరాగము-ఆదితాళము,

యిందుకే నేనూరకుంటినమ్మలారా- యీయిందు
మఖ్ఖలీయింత జేసెనమ్మలారా॥యిందు॥

యున్నమాటన్నందుకనుచితమైనా-నన్నుమన్నించ
కవిడనాడుట-మంచిదేనా॥యిందు॥

మీకంటె వెయ్యంతలధికముగానమించినెవా ప్రసి
చ్చితిశాంతినింకవహించరమ్మా॥యిందు ౨౧౪

సంధి-ద్విపద॥ ...రాగము

అనుచును నారదుమునిఅప్పుడు బల్కినను- భారతియు
పార్వతియాదిలక్ష్మి ముగ్గురువలసిగ్గునతలయొత్తక వచ్చి భువి
లోన మనకీర్తిఁబోయెనటంచు-చాలగా యోచనల్సల్పిమ
దిలోన- వాలాయముగ నటువారలునుండి-పరుగునాశ్రమని
వాసంబులకపుడు- ...చేరిరివారల్లె- అంత
టకొంతకాలంబునుజరిగెనంతటభారతిపార్వతిలక్ష్మి
ముగ్గురుతమతమపురుషుల... యిట్లుచె
ప్పెరనపుడు । నారదమునితోడనయముగా గూడి । సా
రెకుఅత్రిమహామునిభార్య । యున్నచోటికి మీరలేగిఅన
సూయ।యున్నతమునుగుణములూహించిదాని । నతులి
తంబునిగనిటకురమ్మనిబనుప । పంపినవారలునసూయ
కడకు । యింపుతోవచ్చుటనెలమితోవారు।ననువందగా
పైడిపాటిశ్రీహరిని।ఘనముగాదలచుచుకదలిరప్పుడను॥

బ్రహ్మవిష్ణుమహేశ్వరులుబ్రాహ్మణవేషముదాల్చుట-

దరువు-ముఖారిరాగము-ఆదితాళము

విప్రావేషాముదాల్చిరపుడు । హరిహరాకమలజు

లు-విప్రావేషముదాల్చిరపుడూ। విభులుగనువారప్పు
డు వేషముత్వరదాల్చి పెంపొప్పగవచ్చిరి॥ విప్రా॥

స్నానసంధ్యాదిక్రతువులెల్లా। దీర్చియుహరిధ్యా
నావతులూగమదిరంజిల్ల। మానకమరియేకో నారాయ
ణ।దీనబంధుయనిధ్యానముసేయుచు॥విప్రా॥

భూతినొమటాను ధరియించి పులిచర్మమునుసంప్రీ
తిమెరయాగ పైనునుంచి। ఖ్యాతిగహరహరశివశంభో
యని।భూతలమునశివుడేతనువెత్తెను॥విప్రా॥

నిత్యకృత్యముదీర్చుకోని। నన్నుదలచుభక్తులనత్యం
తముగ బ్రోతునని। సత్యముదాప్పకసద్గురు దలచు
చు।భృత్యానికై వడిభూమినినప్పుడు॥విప్రా॥

గిరికానములు నాటుకొని। ఆకలిగొన్నకరణినో
చ్చియువేట్కబూని।పరువడిగను శ్రీపైడిపాటిహరి। నర
యగదలచును నాముసికనుగొన ॥ విప్రావెషముదా
ల్చిరవుడు॥ ౧౧౬

సంధి-గీతం- ముఖారిరాగము.

ఇటులకమలజ హరిహరులేగుదెంచి। అత్రిమహా
మునినిల్చిన యాశ్రమంబు। చేరియామఘసిలేదున్న వే
ళయందు। పరగననసూయతోడ నిట్లనిరియాపుడు॥ ౨౧౭

ఓఅనసూయామేమయ్యాబ్రాహ్మణోత్తములారా

చంపకము-బిలహరిరాగము.

ఓయనసూయియిచ్చటికివచ్చితిమగ్గర మేముబ్రా
హ్మలం। పాయకమాకుఆకలయిపల్మరుమాకునుఅన్న
మిచ్చినక్। ధీయుతవైనకీర్తిమెసగించియు మోక్షమము

నీకొసంగునా॥ శ్రీయతుడయినలక్ష్మీపతి చెన్న వహించె
దమేము మానినీ॥ ౨౧౮

సంధి॥ కం॥ బిలహరిరాగము.

అనియాముగ్గురు బలికిన । వినియనసూయప్పుడు వే
డ్కవెదచల్లంగన్ । మనమునవారలగనిబహు । వినయం
బుగనిట్టులనుచువిన్నపమొసగెన్ ॥ ౨౧౯

అనసూయ బ్రాహ్మణులతోనిట్లనియె.

గీత - బిలహరిరాగము.

మీరుముగ్గురుయెతెంచిమీరలన్న । మడిగినారవి సం
తోషమువ్యేనైతె । నాకుయజమానుడీయింటలేకయున్న ।
సమయమందునవ స్త్రీరోయవనిసురులు ॥ ౨౨౦

ఓబ్రాహ్మణులారా - యేమవ్యా అనసూయ

చం॥ బిలహరిరాగము.

నాపతివచ్చునంతకును నందరునిచ్చట నుంటిరైన
నే । నాపతిదేవతార్చనలునాతనినిత్యజపానుష్ఠానము
ల్ । యేపువహింపదీక్షితను నిష్టతో నందరునొక్క
పంక్తిగా । శ్రీపరమాత్మసత్కరుణ చేభుజియించగవ
చ్చునిల్వుడీ॥ ౨౨౧

సంధి - కం - బిలహరిరాగము.

ఆముగ్గురికేరితిని । నామునిసతిబల్కవారలప్పుడుచా
లా । ధీమతితోడుత నాసతి । నేమరకను గాంచివార
లిట్లని రెలమిన్॥ ౨౨౨

బ్రాహ్మణులకు అనసూయకు సంవాదము.

దరువు- కల్యాణిరాగము- అటతాళము.

క్షుధదీర్పవమ్మ మాయమ్మా। మా వెతదీర్పవమ్మ మా
యమ్మా॥

స్వాములార పతిరాని క్షణము కరుణాయను నామీద
బూనుడీ ॥ ఆకొన్నవారితో వాదాకొమ్మ లేకుంటె బ్రా
హ్మనరాదా॥ పరమాన్నమున్నది రండీ భూసురులార ఆ
రగించండి । చెలాములేక మాకేమ్మా॥ మాశీలముయిది
యెరయోకొమ్మా॥ క్షుధదీర్పవమ్మా॥ ౧౧౩

సంధి॥ వచనము-

అనిపలికి బ్రాహ్మణ వేషంబులు దాల్చిన
హరిహరకమలజుపలుకులకు । గ్గ్లడపడి యాయన
సూయపతిపాద యుగళంబులందలంచి పరీక్షార్థమే
తెంచిన విశ్వరూపులని మరింగి । తన పాతివ్రత్య భంగం
బు గాక నేపీరలలబ్ధకాములం జేసెదనని। దేవతాగృహం
బునకేగి శపథంబు జేసె నెట్టిదనినా॥ ౧౧౪

దరువు- నాదనామక్రియరాగము- అటతాళము.

యెనుపతివ్రత నేని యీభానుసమానులు బాలురయ్యే
రు॥ యెనుపతివ్రతనేని॥

పరులహితము కోరితేని యీపరమపురుషులు పశి
బాలులయ్యేరు॥ యె॥

యింద్రాదులారా వినండి- యిందుసందేహమైతే నాస
డిబోంకనండి॥ యెనుపతివ్రతనేని॥ ౧౧౫

గీతం- తోడిరాగము.

మనుష్యత్వధర్మముల్ నెరిగితేని। స్వస్థాంగంజైనయి
తరుని జేరనేని। సర్వసమబుద్ధి నాయందు గలుగునేని। విరు
చనంద్రావుబాలురై వెలయ వలయు॥ ౧౩౬

సంధి- వచనము.

అనితనమనంబున నూహించి యా యనసూయ యను
పతివ్రతాశిరోమణి కలశంబు తోడ నుదకంబుఁ జేకొని నాము
వ్వారిమీదం జల్లిన నా మువ్వురు వారు। తయబాలురై సెనవ్వ
లదిమిన్నక నిర్వసనలైనా శిశువుల నెత్తి ముద్దిడుకొని। పాలి
చ్చి పాయసాన్నంబు బెట్టి। దృఢలతా బద్ధడోలికా త్రయం
బులనునిచి। వారి ప్రభావాను గుణంబుగా జోకొట్టుచు
నిట్లనియె॥ ౧౩౭

అనసూయ జోలపాడుట.

దరువు- ఆనందభైరవి రాగము.

జోజో శ్రీనాథ। కైలాసనాథ। జోజో పన్నగధరా
జోజో చక్రహస్త। భవసృష్టికర్త। జోజో శూలహస్త॥జో
జోజో కంబు కంఠ। హంసాధిరూఢ। జోజో నీల
కంఠ॥జో॥
జోజో చర్మచేలపరిపాండు చేల జోజో చర్మచేలా॥
జోజో శ్రీనాథ॥ ౧౩౮

సంధి- కం - భై - విగాదము.

యీరీతి లాలిబాడుచు। నారీమణి బాలకులనునటుని

ద్రింపంగారవణిపతియునప్పుడు। వారకబ్రొద్దుమ్యోనిం టికొచ్చునటుల॥చు॥ ౨౨౯

వ॥ అని కలంచివాకలంనిమరింపంజేసియప్పతిభీతురా లయినపత్రివత్తాశిరోమణి। గృహకార్యాసక్తయైయు న్నయెడ। న త్రసనిసంధ్యానులు నెరవేర్చిగృహంబున కువచ్చి।నిదు॥ంచుబాలురంగని దివ్య జ్ఞానదృష్టిచేదెలి సి భార్యాపణితోసంసెసిల్లానునుండెనకగ్రూడా॥ ౨౩౦

సంధి కం॥ తోడిరాగము.

హరిహరకమలజులకునగలు। పరుఖలుతమపతులు మెంకునాగిరటంచుల॥।మగములుగిరులునువెదకిం। చిరు వున నటుగాంలేక నేడిముడిపడచుల॥ ౨౩౧

సంధి- కం॥ కల్యాణిరాగము.

వాకలుపతులనుగానక। ధీరతచెడియున్నయడలది వ్యజ్ఞానాధారుడగుమునివరుడా। నారదుడేతెంచెన టకునతిత్వరితముగాల॥ ౨౩౨

నారదుడువైకుంఠమునకుపోవుట.

దరువు - పంతువరాళిరాగము - ఆదితాళము

నారదమునీంద్రుడొచ్చెను। వైకుంఠమునకునార దమునీంద్రుడొచ్చెనూ॥

నారదామునీంద్రుడొచ్చెపారావారమైన భక్తిసీ రగతంబూరబూనిసారెకు నామముసే యుచు॥ నార॥ భక్తజనములెల్లా చాలా। స్తుతిగాగొలిచినవారి।

యుక్తాముగ బ్రోచెహరిని భక్తిగాధ్యానించుకొను
చు। నార॥

కోరికెలొసగూచుసకలధారుణిజనముల బ్రోచె। శ్రీరుద్రైనపైడిపాటిహరిని ధ్యానించుకొనుచు । నారదా మునీంద్రుడ॥ ౨౩౩

సంధి-గీతం-పంతువరాళిరాగము.

నారదుండును వైకుంఠనగరిజేరి। శ్రీరమానాథుగానకసింధుపుత్రి । జేరియారిగి యునెరుగనట్లు। స్వామివారెందునుండునొకవార్తజెప్పవలయు॥ ౨౩౪

అనినశ్రీమహాలక్ష్మి నారదునితోయిట్లనియె.

గీతం-పంతువరాళిరాగము.

మూడులోకంబులెల్లను మొనసితిరిగి। అఖిలకారణమెరిగినమునివర్య। మాపురుషునెచ్చోటను న్నాడొమీరలిపుడు। దెలియమునీంద్రదెల్పుము వేటపడగ॥ ౨౩౫

సంధి-కం॥ తోడిరాగము.

భారతిపార్వతిలక్ష్మియు । నారదమునీంద్రునడుగ నతడతివేట్కల్ । మీరగవారలగనితా। నారూఢిగనిట్టులనియెనారదుడప్పుడున్॥ ౨౩౬

గీ॥ తోడిరాగము.

ప॥ మీముగ్గురిపురుషులుయీ। భూమినిమరియత్రిమ

పులిపుంగవుఁడుండే| నామహీనినతనిగృహంబున | యీ
ముగ్గురుబాలురగుచును న్నారమ్మా॥ ౨౩౭

అనిన శ్రీమహాలక్ష్మి యిట్లనియె

గీతం- తోడిరాగము.

వారుముగ్గురు నత్రిమహామునీంద్రునింట చేరిన కారణమేమిదాని |మాకు నెరుగంగ జెప్పుము నీమముగను| మహినివేట్కగ నారదమహమునివర్యా॥ ౨౩౮

అనిన శ్రీమహాలక్ష్మినాకెరదుండిట్లనియె॥

దరువు- బిలహరిరాగము - అదితాళము.

వినుమా భూలోకమందు | వింతా యొకటిగలదు
వనజాయ భూమిక్రి పావనదీనతబృందసిద్ధి వినుమా॥

ముగ్గురుబ్రాహ్మలు అత్రిముని పనుపంచింపపోయి అ
గచాట్లుబడిరట వారు గడువేమందునమ్మా॥ వినుమా॥

నారీమణియైనసనలినాక్షినివలువలేక శ్రీరమణిరో|
అన్నమిమ్మనిసారెసారెకువేడినారట॥ విను॥

వలువాయులేక నేవారలకు పాలిచ్చియుకలికిమును
పటివలెగృహకార్యాసక్తయయియున్నాది॥ విను॥

ధర్మా ముచెడకుండాసిర్మా లమతిన యాధర్మజ్ఞ
యామపునుల తడయకబాలురుగ జేసెగ॥ వినుమా॥ ౨౩౯

సంధి- కం- తోడిరాగము.

పతిహితము తలపోసి పద్మహస్త | శైలభూవా

ణులనుగూడిసదన మెడలి। అత్రియాశ్రమభూములయం
దువెదకి। కానకుండినవెతతన్నుగడలు కొనగ ॥ ౨౪౦

శ్రీమహాలక్ష్మి యిట్లనియె.

దరువు - ఆనందభైరవిరాగము-ఆదితాళము-

నాతప్పువన్నింత జేసెనమ్మలార । నావాతప్పునవె
దకావలసెవనితలారా। మంధారధరుడు నేడెందుబో
యేముచికుందముక్తిదాయినేడెందుబోయె ॥ నాతప్పు॥
నారదుమాటాలునేనునమ్మలేకహరిని యూరకెపో
గ్యంటినెమ్మదినుండలేక॥ నాతప్పు॥

శంఖచక్రధారి నేడెందుబోయె సర్వసఖుడైనసా
మెందుబోయె॥ నాతప్పునన్నింత జేసె॥ ౨౪౧

సంధి- కం- బిలహరిరాగము-

ఘనసుగుణుడైననారద । మునిబలికినమాటలకును
మొనసియుశిరితా।ననువుగనిట్లనగనునం।తనుపార్వతియి
ట్టులనుచుతడబడబలికె॥ ౨౪౨

దరువు- తోడిరాగము-ఆదితాళము-

మోసమొచ్చెగదవె। నాబుద్ధికిమోసమొచ్చెగదవె।
మోసపోయికైలాస వాసుమానినిభార్యగుణమెరిగి ర
మ్మంటిని॥ మోస॥

పురహరుశంకరుకరిచర్మాంబరు । ఘనునిబాసియె
టులవహింతును॥ మోస॥

ప్రాణనాథు బహుపద్మాపతిసఖు నేనుబాసితనువెట్లు వహింతును॥ మోసము॥ ౨౪౩

సంధి-కందము-భైరవిరాగము.

అని యిటుపార్వతిబలికిన। వనితనపతినెంచిశారదయు వేగమునన్। దనమొగమంద ఱుగనుగొన। దనసుతు వీక్షించి యిట్లు తెనరగబలికెన్॥ ౨౪౪

దరు-నన్యాసిరాగము-అటతాళము,

ఏనేమిసేతునమ్మా విభుని బాసియేనెట్లు బ్రతుకుదమ్మ- కానినకివిభునికసరి పొమ్మంటిని-భామామణ్ణి గనుమనిఁ రెఱిఁయలేక॥ ఏనేమిసేతు॥

జ్ఞానాగ్నా నాథునిసృష్టి నాథుబాసి- మానినిత క్షణమైననిలుపలేనె॥ ఏనేమిసేతున॥ ౨౪౫

సంధి- వచనము.

అని వెదకుచుండ నమ్మునిశిష్యులు-సమిదాహరణార్థం బవ్వనంబునంజరించుచుండి యవ్వనితామణుల కైరంగించినా॥ ౨౪౬

సంధి-గీతము-తోడిరాగము,

కౌనులసియాడక బరికల్కలసివీడ। మోములుసువాడచనుకట్లుమణులువీడ। మేనుల్లాడ హారముల్మిగుల నాడ। చానతేగిరి మునినాథు సదనమునకు। ౨౪౭

సంధి-వచనము.

చనియయ్యనసూయాప్రభావంబున బాలస్వరూపులై తమ్ముమరచియున్నవారలంగని నారదుమాటలు స

త్వ్యంబులని యెంచి యమ్ము నీంద్రు సమీపంబునకుం జని యిట్లనిరి॥ ౨౭౮

దరువు - కల్యాణిరాగము - ఆదితాళము.

పతిభిక్షమిమ్మనసూయా - మేము వెదకి వెదకి చాలాయు అతలవితలకుతలసుతలాదులయందు తివారోనీ సాటిసతను లేరు లేదు॥పతి॥

కంటిమమ్మ నీమహిమ నీవంటి యిల్లాలు లేదమ్మ - తంటలమపునియు కంతసైన లేకకంటగించియీ వెంటవచ్చితిమమ్మ॥ పతిభిక్ష॥

హెచ్చు పతివ్రతవమ్మ యిది యిచ్చకములు కావమ్మ మచ్చికతో మాయిచ్చలో కరుణించి అప్పగమా పతుల నిచ్చిపంపవమ్మ॥పతిభి॥ ౨౭౯

సంధి- వచనము.

అని వేడగా నయ్యాపాంసులాశిరోమణి మీవాగల దేర్వ్యరంజూపింప వలయుననినచూపెదమని యొక్క పోలికె నన్నునక్షములానాథాముల నేర్ప చలేకయుండ వారు మొగంబులవలోకింపుచున్నంత పార్వతీదేవి యిట్లనిస్తుతియించె॥

దరువు- నాదనామక్రియరాగము-ఆదితాళము.

ప్రాణనాథ లే కైలాసనాథ- ప్రాణనాథ లే - పురహరశంకర కరిచర్మాంబర- కపాలధారి - శరదిందుప్రభ- హరిసఖసురసఖ హతపద్వగ॥ ప్రాణ॥

భూరికోపాలే - భువనాతిరూప మేరుచాపా లే। పశిలాహితఫణిపతికరుణాకర - భూరికృపాకర భూతపతేహర-మారవైరిసుకుమారజనక - ధరణీధరనన్న

డకల్పుటతగునా॥ ప్రాణ॥

నీలకంఠ-లేనినుజూడలేకనిమిషమోర్వలేనురా- కాలకాలశివకంజాతేక్షణ-ఫాలనేత్రహర పాకవై రినుతశూలధరావర శుభగచరితనను- పాలించుమీపాలించుమిశంకర॥ ప్రాణనాథలే॥ ౨౫౦

సంధి- కందపద్యము-

ఈరీతిగబార్వతిపతి- నారూఢిగవేడగానునవ్వలసి
రితా। నీరీతిగతనపతినతి। గారవముగనిట్లువేడె గౌర
వమొదవన్॥ ౨౫౧

దరువు- ఆనందభైరవి-ఆదితాళము.

ఏమిగతిభూమిపతిహేమాంబర కామాధామానసుప్రేమానిడిదామోదరబ్రోవు॥ఏమి॥

ఏలాచలమేలావనమాలా మీకరుణ। లోలాతగవేలనను పాలించుమీలోలా॥ఏమి॥

ఏరాదయచేయరాననువారాశ్రీగంభీర - శూరానగధీరాననుకూర్రారిసంహారా॥ఏమి॥ ౨౫౨

సంధి- గీతపద్యము.

వాణివిధిజూచివేడినవలుకకున్న। శిగ్గువాటించి మ
దిలోనబెగ్గడిలుచు। నాసతిత్రయమరుదుగ నంబరమున।
బోవుచుండెడినారదమునినిగనిరి॥ ౨౫౩

కనివృత్తాంతబుజెప్పిననారదుండిట్లనియె॥

గీ॥ వేదవేత్తయైనవిభుడు విజ్ఞానియయిన। సర్వస
ముడయినహేతుడైన సాధువైన। ఆత్మబుద్ధినున్న యత
డపో యధికుండు। వెలదిమాటవిన్న వెతలురాదె॥ ౨౫౪

లక్ష్మీపార్వతీసరస్వతులతో నారదుండిట్లనియె॥

దరువు. ఆనందభైరవిరాగము - ఆదితాళము.

ఎక్కడాచిక్కానివారలు చిక్కినారా - యీచ
క్కానిసాములుయిందుదక్కినారా॥ఎక్క॥
వేదాంతగోచరులు యిందువెలసినారా। భేదర
హితులయినసాములుబిడ్డలయినారా॥ఎక్క॥
మునిహృదయంబులనిలువని వారలుమొలచినారా-
ఘనులైన నలోకాధినాథులుకలిగినారా-యీపెకుకలిగి
నారా॥ఎక్కడచి॥ ౨౪౪

సంధి-వచనము.

అనుచువారలందనవెంబడి బలుచుకొనియయ్యవ్వ
నువేడిన నావధూమణి నారదుని జూచి మీవారల వే
ర్వేరంజూపింపుమనినజూపెదనని దివ్యజ్ఞాన దృష్టికగో
చరంబై యున్న తత్పాతివ్రత్య ప్రభావంబని మెంచి
యిట్లనియె॥ ౨౪౫

గీ॥ మంద్రమధ్యమతారాదిమహితులగుట। శ్రీస్వ
వర్ణగర్భమహేశులెపుడు। యీహితం దానివలెను
వారొండువిధము। తెలసి శ్రుతిగూర్చి పాడుచు తెలి
పెనపుడగా॥ ౨౪౬

అంతనారదునిజూచియనసూయయిట్లనియె॥

దరువు-నాదనామక్రియరాగము-ఆదితాళము-

ఎంతవాడవయ్యా- మవునీశనీవుయెంతవాడవయ్యా

యింతవాఁడవైయింతిమీదబల్ వంతంబుననీవింతవాఁడవై
యింతకొచ్చితివి॥ యెంతవాఁడ॥

నీవారినీకిచ్చినాను-యీశ్రావాజ జనకాదులనూ॥

వ॥ అనిపునస్స్వపథసంజాత పూర్ణదేహులై నవా
రింజూచిపతిసమేతయై అనసూయయిట్లనియె॥ ౭౬౦

దరువు-నాదనామక్రియరాగము-ఆదితాళము-

యెంతవారలయ్యాదేవేశులార- యెంతవారలయ్యా-
యింతవారలయియింతిమీదబల్వంతంబున మీరింతవార
లేయింతకొచ్చితిరి॥ యెంత॥

పరిపాలించుట పగతురగెల్చుట పరమచంచలుల ప
ణతులగలచుట॥ యెం॥

బుద్ధిజెప్పి దుర్బుద్ధిమాన్పి పరివృద్ధి జేయుగుణ వృ
ద్ధులారా॥ మీరెంతవార॥ ౭౬౧

సంధివచనము-

అనినవారలునగుచు నో యవ్వా యీతప్పుసైరింప
దగుమీకెద్దియిష్టంబనిన నాసతిపతియనుమతివడసి రతి
పతితాతాదులను ఆత్మసంభూతులు కావలెననిన నావ
రంబిచ్చికొన్ని అంగరాగంబులిచ్చిచెంతనున్న కాంతల
ను గూడిస్వస్థానంబులకుం జనిరంత॥ ౭౬౨

సంధి - కందము - తోడిరాగము-

హరియటుదత్తాత్రేయుడు । హరుడునుదూర్వా
సుడగుచు। అజుడింముదుగాకరుణించిపుట్టిరాపెకు । వ
రులురుతరభక్తకోటిపాతకహరులై॥

ద్విపద-

అనియిట్లు శ్రీపైడిపాటిహరిపేర- నిదివారణాసి కులీనుడై వెలయు- రసికుడౌ వరసుబ్బరాయకవీంద్రు - డెదమెచ్చి విబుధులు నెలమి బెంపొందరచియించె దీనిని రసికులౌజనము లతిశయంబగు ప్రీతిని నాదరముతోడ- విదితంబుగా భువిన్వినిన వ్రాసినను- పరమసుఖంబులు బడసి యీభువిని పరమపదంబును పడయుదురవల॥ ౨౬౩

అనసూయానాటకము-

సంపూర్ణము-

14559